కెఆర్ఎంబి కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తే సహించం

ఆందోళనలో అఖిలపక్ష నేతల హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : రాయలసీమలో కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) కార్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయకుండా విశాఖకు తరలిస్తే సహించేది లేదని మంగళవారం స్థానిక కోటిరెడ్డిసర్కిల్లో జరిగిన ఆందోళనలో అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్. తులసి రెడ్డి, టిడిపి నాయకులు బి. హరిప్రసాద్, అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, బీఎస్పీ గురప్ప, లోక్‌సత్తా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు నీలి శ్రీనివాసరావు, నజీర్ అహ్మద్ మాట్లాడుతూ తరతరాలుగా దగాపడ్డ, వెనుకబడ్డ రాయలసీమ హక్కులు, అవకాశాలను కోల్పోయి కరువు, వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిందన్నారు. రాయలసీమ నేటి వెతలు తీర్చేందుకు తలపెట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగంగ, కేసీ కెనాల్, వెలుగొండ ప్రాజెక్టులకు నిధులు నికరాలు జలాలు కేటాయించడంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు. రాష్ట్ర విభజనకు ముందు విభజన తర్వాత కృష్ణా నదిలో రెండవ అతిపెద్ద పరివాహక ప్రాంతం కలిగిన రాయలసీమ అందున నీటిపారుదల ప్రాజెక్టులకు ముఖద్వారమైన కర్నూలులో కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం న్యాయబద్ధం, సహితుకమన్నారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాదులో ఉన్న కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను విస్మరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ వాసినని చెప్పుకుంటూ, రాయలసీమ గర్జన పేరుతో ప్రాంతాల మధ్య వైశాల్యాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, నిజంగా రాయలసీమ పట్ల చిత్తశుద్ధి ఉంటే కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాయలసీమ నుండి ఎన్నికైన వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం విశాఖకు తరలించకుండా అడ్డుకోవాలని లేకపోతే వైసీపీకి రాజకీయ సమాధి కట్టే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కృష్ణమూర్తి, యం.వి సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖర్, సి.సుబ్రహ్మణ్యం, జి.వేణుగోపాల్, కేసి బాదుల్లా, వి.గంగా సురేష్, కె.మునయ్య, కొమ్మది ఈశ్వరయ్య, జి.మద్దిలేటి, మల్లికార్జున, సావంత్ సుధాకర్, షరీఫ్, భాగ్యలక్ష్మి, నాగరాజు, ఆర్.బాబు, నాగేంద్ర, మైనుద్దీన్, గౌస్, జయన్న, బాల చంద్రయ్య, సుదర్శన్ రెడ్డి, భద్రయ్య, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహులు జగన్, చంద్రబాబు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరు రాయలసీమ ద్రోహులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొనబడిన రాయలసీమ కు ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ తీసుకురాలేకపోయారన్నారు. విభజన చట్టంలో పేర్కొనబడినట్టుగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ తీసుకురాలేక పోయారన్నారు. శ్రీ బాగ్ వడంబడిక ప్రకారం హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయలేక పోయారన్నారు. హైకోర్టు బెంచి సైతం ఏర్పాటు చేయలేకపోయారన్నారు. తెలుగు గంగ ,గాలిలోనగిరి, హంద్రీనీవా ఇలాంటి సాగునీటి ప్రాజెక్టులు 80 శాతం కాంగ్రెస్ హయాంలో పూర్తి అయ్యాయని, కానీ వీరిద్దరి పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్న చందంగా తయారయింది అన్నారు. రాష్ట్ర సచివాలయాన్ని జగన్మోహన్ రెడ్డి అమరావతి నుంచి విశాఖకు మార్చడం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం రైతుల మెడలకు ఉరితాడు బిగించడమే అన్నారు. కడప బెంగుళూరు రైలు మార్గానికి మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వకుండా రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారన్నారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్ర విభజన జరిగినా ఆరు నెలల లోపల కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలి.గత ముఖ్యమంత్రి చంద్రబాబు బోర్డు విజయ వాడలో ఏర్పాటు చేయాలని, ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్ బోర్డును విశాఖలో ఏర్పాటు చేయాలని బోర్డు చైర్మన్‌కు లేఖలు రాశారు. ఇద్దరూ రాయలసీమకు అన్యాయమే చేస్తున్నారు. ఇప్పటికైనా లేఖను ఉపసంహరిం చుకొని కర్నూల్‌లో బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రకటన చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ, 11వ తేదీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కడపకు వస్తున్నారని, వారితో పాటుగా ఏఐసీసీ సెక్రటరీ సిడి మేయ్యప్పన్, పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతంరెడ్డి, గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర నేతలు నజీర్ అహ్మద్, నత్తార్, చార్లెస్, భాస్కర్, నాగరాజు, అలీఖాన్ వరిపుల్ల, జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, శ్యామలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, బాబు, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్, వేణుగోపాల్, మనోహర్ బాబు, చంద్ర, సాదిక్, నజీర్, పాల్గొన్నారు.

రసవత్తరంగా వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన పురుషుల వాలీబాల్ పోటీలు రసవత్తరా న్ని తలపించాయి. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలశాఖ, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, ఎస్‌సిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ వాలీబాల్ పోటీలను పులివెందుల డిఎస్పీ శ్రీనివాసులు, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మొమ్మెల రాజులు ప్రారంభించారు. మొత్తం 13జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా ప్రథమ, ద్వితీయ రూ.3వేలు, రూ.2వేలు అలాగే ప్రోత్సాహ బహుమతులను అందజేశారు.

కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి తరలిరండి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశా నికి పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నార న్నారు. అత్యంత ప్రాధాన్యత గల ఈ సమావేశా నికి పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరిం చినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, అనుసరించా ల్సిన పద్ధతులు తదితర అంశాలపై కార్య కర్తలకు దశదిశా నిర్దేశిస్తారన్నారు. ఈ సమావేశానికి ప్రతి కార్యకర్త హాజరు కావాల్సిన బాధ్యత ఉందన్నారు. కావున ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

19న వేమన పద్యాల పోటీలు

విశాలాంధ్ర- కాశినాయన : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ వేమన జయంతి సందర్భంగా గిద్ద లూరు, బద్వేల్ 2 తాలూకాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలలలో వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులలో సామాజిక స్పృహ మేలు కొల్పడానికి వేమన పద్యాలు చాలా బాగా ఉపయోగపడతాయని తెలియజేశారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలుగు పండితులు ముందుకు వచ్చి 19న నిర్వహించాలని కోరారు. ఈ వేమన పద్యాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు వేమన పద్యాలు కలిగిన పుస్తకాలు ప్రశంసా పత్రాలు మెడల్స్ అనంతపురంకు చెందిన వేమన ఫౌండేషన్ వారు అబ్బిరెడ్డి హరినాథ్ రెడ్డి, చెన్నూరు ఆంజనేయ రెడ్డి విశ్రాంత ఉమ్మడి డి జి పిబి ఐ పీ ఎస్ అధికారులు అందిస్తారని తెలియజేశారు. అనంతరం మండల స్థాయి తాలూకా స్థాయిలో ఉన్నత స్థాయి అధికారుల మధ్యన పోటీలు నిర్వహించి తాలూకా స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బహుమతులు కూడా అందజేస్తారని బి యస్ నారాయణరెడ్డి తెలియజేశారు. వివరాలకు 9441932390 సెల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

జగన్ సర్కార్‌లో సంక్రాంతి కానుక కనుమరుగు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా సంక్షేమ పథకాలు ఇస్తున్నా మని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు సంక్రాంతి కానుక ఏమయిందో స్పష్టం చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు టీడీపీ పార్టీ ఆఫీసులో టీడీపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, బుర్రి రెడ్డయ్య యాదవ్ కడప పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, మేకల వెంకటేష్ యాదవ్ తెలుగు యువత కడప నగర అధ్యక్షులు,జియా ఉద్దీన్ తెలుగు యువత రాష్ట్ర నాయకులు, జనార్ధన్ రెడ్డి 47వ డివిజన్ ఇంచార్జ్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాటగిరి రాం ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ అధికారం లో ఉన్నంత కాలం సంక్రాంతి పండుగ రోజున ప్రతి పేదవాడు ఘనంగా పండుగను నిర్వహించు కోవాలని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుక కింద 10 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగిందని అయితే జగన్ అధికారం లోకి రాగానే సంక్రాంతి కానుకకు ఎగనామం పెట్టి నిత్యవసర ధరలను ఆకాశంలోకి నెట్టి పేదవారికి సంక్రాంతి సంబరాలకు దూరం చేశారని సంక్రాంతి పండుగకు ఇంకా మూడు రోజుల వ్యవధి ఉంది కాబట్టి కనీసం నిత్యవసర ధరలు తగ్గించి ప్రజలు సంక్రాంతి పండుగను సంతో షంగా చేసుకునేలా చూడాలని లేదంటే భోగిమంటల్లో చెత్త కాలిపోయి నట్లు ప్రజాగ్రహంతో జగన్ సర్కార్ దగ్ధం కాక తప్పదని హెచ్చరించారు.

జిఓ.1 ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు : ర్యాలీలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న జీఓ నంబర్ 1 ని రద్దు చేయాల ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ రెవెన్యూ సహాయకులు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,విద్యుత్ కార్మికులు రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ దైవాదీనంను కలసి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని,రిటైర్మెంట్ బెన్ ఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ ఇంటిస్థలం, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భోగేశ్వరయ్య, నాయకులు లక్ష్మీదేవి,పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూముల డిజిటలైజ్ ల్యాండ్ రికార్డులో చేర్చాలి:ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ముస్లిం మైనార్టీల అభివృద్ధి కి కేటాయించిన వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటల్ ల్యాండ్ రికార్డులో నమోదు చేయాలని డిఆర్ఓ గారికి కలిసి ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కేసి. బాదుల్లా, ఎస్. షరీఫ్, నగర కార్యదర్శి ఎస్.మైనుద్దీన్,సహాయ కార్యదర్శి ఎస్.గౌస్, ఉపాధ్యక్షుడు బాబా ఫక్రుద్దీన్, డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి కే. మునయ్యలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూహక్కు డిజిటల్ సర్వేలో వక్ఫ్ గెజిట్ ఆస్తులన్నిటిని సమగ్రంగా ఉండేటట్లు తాసిల్దార్లకు ఆదేశాలు ఇవ్వాలని ఆక్రమణ దారులకు చోటు లేకుండా చూడాలన్నారు. కొందరు ప్రభుత్వ అధికారులు వక్ఫ్ బోర్డు స్థలాలలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు కూడా ఇస్తున్నారని ఇది చట్టరిత్యా నేరం అన్నారు. ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములు ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి డీఎల్ఆర్‌లో వక్ఫ్ ఆస్తుల జాబితా చేర్చాలని, వక్ఫ్ భూములను నిషేధ భూముల జాబితాలో (22)(ఏ) లో చేర్చాలని ఈ భూములు ఆక్రమ ణలకు గురికాకుండా ప్రహరీ గోడలు నిర్మించాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పరిరక్షించాలని కోరారు. ఇంతవరకు భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారి నుండి వక్ఫ్ అస్తులు స్వాధీనపరుచుకోవాలని అందుకు సహకరించిన ప్రభుత్వ అధికారులపైన శాఖాపరంగా చర్యలు చేపట్టాలని కోరారు.

పంచాయతీ కార్యాలయాన్ని యథాస్థానంలో కొనసాగించాలి

విశాలాంధ్ర - కమలాపురం : పట్టణ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన టీడీపీ నాయకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, మండల అధ్యక్షులు రాఘవరెడ్డిలు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయాన్ని ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దివాకర్ రెడ్డి, మల్లేష్ రాయల్, చాపాటి నియోజకవర్గం రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, రామముని రెడ్డి 6,12,13వ వార్డు కౌన్సిలర్లు బాబుల్, సర్దార్, రఫీ, 10వార్డు టిడిపి నాయకురాలు భాగ్యమ్మ, పల్లె రామసుబ్బారెడ్డి, శ్రీకాంత్ రాయల్, అన్వర్‌భాష, శంకర్ యాదవ్, చెన్న కృష్ణారెడ్డి, కర్నాటి సుబ్బారెడ్డి, జస్వంత్, శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి,కంకర సుబ్బారెడ్డి, విబరాపురం రాఘవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఐటీడీపి నరసింహ,అబ్దుల్ నబీ, నెంబర్ సుబ్బా రెడ్డి, శ్రీనివాసులు, ఎల్లారెడ్డి, గుజ్జుల నారాయణ, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు,పుల్లగూర శ్రీనివాసులు, చెన్నూరు రాంప్రసాద్, రామాంజనేయులు, కొర్రపాటి ప్రవీణ్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మెరిన్ ప్రసాద్, గంగరాజు, పుష్పరాజు, కదిరయ్య, కుళాయి స్వామి పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర- అట్లూరు : మండల కేంద్ర మైన అట్లూరు క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం అట్లూరు ఎస్ఐ సికెబాబు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో వాహన దారుల లైసెన్స్‌లు, రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహన దారులకు అపరాధ రుసుం విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహన యజమా నులు ఖచ్చితం గా వాహన రికార్డులతో పాటు లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. అలా లేని పక్షంలో అపరాధరుసుం విధించడం జరుగుతుం దన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఆచితూచి ముందు వెనుక రహదా రికి ఇరువైపులా సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాల న్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

నేడు, రేపు గడప గడప కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని తోట్ల పల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొంటారని మండల అధ్యక్షులు వీరనారా యణ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా గురువారం మధ్యాహ్నం 3గంటలకు మండ లంలోని పాపిరెడ్డిపల్లె బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, కొత్తపల్లె గ్రామంలో గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని అన్నారు. ప్రజా సమస్య లు ప్రజలకు అందుతున్నాయా లేదా అని స్వయంగా ఎమ్మెల్యే లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గడప గడపకు కార్యక్రమాన్ని ప్రవేశపెట్ట డం జరిగిందని అన్నారు. మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు చేపట్టాలని ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన చేసి తహసిల్దార్ జూనియర్ అసిస్టెంట్, మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ విభజన హక్కు చట్టం హామీ మేరకు కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కునిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి 7ఏళ్లు కావొస్తున్న శిలఫలకాలకే పరిమితం తప్ప నిర్మాణానికి నోచుకోలేదని వారు వాపోయారు. ఉక్కు ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా లక్ష ఉద్యోగాలు పరోక్షంగా లక్ష 50 వేలు ఉద్యోగ అవకాశాలు వస్తున్న ప్రభుత్వాలు ముందడుగు వేయక పోవడం దారుణం అని వారు అన్నారు. కావున ఉక్కు ఫ్యాక్టరీ పనులను వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు శివ, చెన్న క్రిష్ణ, లోకేష్, ప్రసాద్, పీరయ్య, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు న్యాయం జరిగేలా చూస్తాం



విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం సుండుపల్లె గ్రామ పంచాయతీ అయినా చెన్నం శెట్టి పల్లె కి చెందిన నారాయణ, బాలాజీలు వాళ్ళ పూర్వీకు ల కాలం నుండి సాగు చేసుకుంటున్న 1565/5, 1568 సర్వే నెంబర్లలో దాయాదులైన వారు ఇద్దరు రెండు ఎకరాల ఒరిజినల్ పట్టా పక్కన 30 సెంట్లు డీకేటి భూమిని సాగు చేసుకుంటూ గత ఐదు సంవత్సరాల కిందట మామిడి చెట్లు నాటుకొని జీవనం సాగిస్తున్నారు. అలాంటి రైతుల దగ్గరకు జగనన్న కాలనీల పేరిట రెవెన్యూ శాఖ వారు వాళ్లను జెసిబిలతో మామిడి చెట్లు తొలగిస్తామంటూ బెదిరించడం సబబు కాదని రెవెన్యూ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగన్

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డి అని మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. మంగళవారం మన్యంవారిపల్లె, మాడపూరులో నిర్మించిన నూతన సచివాలయాలను సందర్శించి ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని ఇందుకు సీఎం జగన్ ఆదర్శ మన్నారు. 12వ తేదీ గురువారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధలు కమలకూరు (మన్యంవారిపల్లె) సచివాలయం, మాడ పూరు సచివాలయం ప్రారంభోత్సవానికి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి అట్లూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మన్యంవారిపల్లె వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జునరెడ్డి, నాయకులు గంగిరెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, ఉపత్తి గంగిరెడ్డి, పొత్తపి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో 1 ను ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని అఖిలపక్ష నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్ అధ్యక్షతన మంగళ వారం రాయచోటి ఎన్జీవో హెూం లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశం ఉద్దేశించి వివిధ ప్రజా సంఘాల నాయకు లు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడారు . తెలుగుదేశం పార్టీ టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు సుఖవాసి ప్రసాద్ బాబు ఈ సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ మూడున్నర సంవత్సరాలలో ప్రజా వ్యతిరేక పాలన చేయడం వలన అన్ని రంగాల ప్రజలు జగన్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వెలిబుచ్చడం ఇటీవల కాలంలో చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం తో తన ప్రభుత్వం కూలిపోవడానికి పునాదులు పడుతున్నాయని భయం గుప్పట్లోకి వెళ్లిపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలు రోడ్ షోలు నిర్వహించకూడదని నిరసన కార్యక్రమాలు చేపట్టకూడదని చీకటి జీవో 1 ను తీసుకొచ్చారని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించని పక్షంలో రాష్ట్ర అధోగతి పాలు అయిపోతుందని కాబట్టి ఈ జీవో రద్దయినంతవరకు అందరం కలిసి ఐక్యంగా ఉద్యమించాలని ఆయన ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు ప్రజా సంఘాలకు కుల సంఘాలకు రాజకీయ పార్టీలకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిం చడానికి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కన్వీనర్ గా న్యాయవాది టి.ఈశ్వర్, కమిటీ సమన్వయకర్తగా టిడిపి నాయకుడు సుగువాసి ప్రసాద్ బాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

14 నుండి జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-గాలివీడు:మండలంలోని గోరాన్ చెరువు గ్రామం కరిమి రెడ్డి గారి పల్లెలో ఈనెల 14, 15, 16వ తేదీన కీర్తిశేషులు కరిమిరెడ్డి బొజ్జమ్మ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20వేల రూపాయలు, మూడో బహుమతిగా 10,000 రూపాయలు అందచేయునట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన జట్టు వివరములు ఈనెల 13వ తేదీలోగా నమోదు చేసుకోవాలని జట్టు వివరములు నమోదు చేసుకొనుటకు హేమంత్ 93474 52621, రామాంజులు 70 936 03006, నెంబర్లకు కాల్ చేసి మీ జుట్టు వివరములు నమోదు చేసుకోగలరు.

షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: చక్కవాండ్లపల్లి ఓపెన్ కోర్ట్ షటిల్ టోర్న మెంట్ను నిన్న ఎస్ఐ వెంకట శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తాయన్నారు. క్రీడల్లో ముఖ్యంగా షటిల్ క్రీడ చాలా ఉత్తమమైనదని అన్నారు.ఈ షటిల్ టోర్నమెంట్ పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి బండ్ల మదన్ మోహన్ రెడ్డి సహకారంతో జరుగుతున్నది అని ఆర్గనైజర్స్ శ్రీనివాసులు రాజు, మురళీధర్ రెడ్డి, ఉపేంద్ర పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి షటిల్ ప్లేయర్స్ మరియు యువకులు పాల్గొన్నారు.

ఉపాది కూలి రేట్లను పెంచాలి

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలుకు అనుగుణంగా రోజుకు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఏడాదికి 200 రోజులు పని కల్పించాలి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు వేసవి కాలపు అలవెన్సులు పునరుద్ధరణ చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలు అరికట్టాలి సామాజిక తనిఖీలు చేపట్టాలి ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ది గాల శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి ఎం సాంబశివ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశ్వ ర్లు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందెం,జూదానికి దూరంగా ఉండాలి:ఎస్ఐ

విశాలాంధ్ర - రామసముద్రం : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని కోడిపం దెం, జూదం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని రామసముద్రం ఎస్.ఐ రవీంద్ర బాబు ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం వేళ గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున కోడిపందెం, జూదాలు జరిగే అవకాశం ఉందని,అయితే వీటికి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జూదం, కోడిపందె ములను నిర్వహించినా,ఆడినా కఠినచర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో గతంలో పేకాట,కోడిపందాలు ఆడిన జూదరు లపై స్థానిక తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడ మైందన్నారు. అదేవిధంగా ఈ పర్వదినానికి ఇతర ప్రాంతాలను సొంత ఊర్లకి వస్తారని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు.ఇక రామసముద్రం కర్ణాటక సరిహద్దులో ఉండటంతో అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వర్క్స్ అకౌంట్స్ శాఖ, మామిళ్లపల్లె, కడప

ప్రకటన

ఇందుమూలముగా కుమారి ఆరిఫా బేగం, తండ్రి కీ॥శే॥ యస్.గౌస్‌పీర్, జేడిడబ్ల్యుఎ వర్క్స్ అకౌంట్స్, కడపలో టైపిస్టుగా విధులను నిర్వహిస్తూ 01.08.2018 నుండి ఈరోజు వరకు అనగా 09.01.2023 గైర్హాజరు అయినారు. మీకు పలుమార్లు మీరు ఇచ్చిన అడ్రస్సుకు ఈ ఆఫీసు యొక్క మెమోలు పంపియున్నాము. కాని మిరు మీ యొక్క ఉద్యోగమునకు రాజీనామా చేస్తు రిజిష్టర్ పోస్టు ద్వారా ఉత్తరము తేది 24.11.2022 తెలిపియున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఈ నోటీసు ప్రకటన తేది నుండి 15 రోజుల లోపల స్వయముగా అధికారుల ఎదుట హాజరు కావలయునని తెలియజేయడ మైనది. అట్లు రాని యెడల పరిపాలన న్యాయ నియమనిబంధనలు ఉల్లంగించినట్లు తీర్మానించి మిమ్మలను ఉద్యోము నుండి తొలగించబడును.

ఇట్లు, డి. శ్రీనివాసరెడ్డి, జెడిడబ్ల్యుఎ వర్క్స్ అకౌంట్స్, కడప- 516004

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

సిపియస్‌ను రద్దు హామీని నిలబెట్టుకోవాలి
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కలసపాడు : జీవిత కాలం పాటు ప్రజలకు, ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణానంతరం పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలసపాడులో నిర్వహించిన సమావేశంలో కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికారంలోనికి వచ్చిన వారంలోపు రద్దు చేస్తామని చెప్పిన హామీని ఇంతవరకు అమలు చేయక పోవడం అన్యాయమన్నారు.ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగిన ఉద్యోగ, ఉపాధ్యాయులపై కేసులు పెట్టి వేధిం చడం సరికాదన్నారు. సిపియస్‌ను రద్దు చేసిన రాష్ట్రాలకు, ఇప్పటి వరకు జమచేసిన నిల్వలను ఇవ్వడం సాధ్యం కాదనే కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చూస్తే, సిపియస్ రద్దు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థమవుతుందన్నారు.మన కంటే ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపియస్‌ను రద్దు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. పెండింగ్ బకాయిలపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, ప్రసా ద్, రమణారెడ్డి, వెంకటరామయ్య, మండల ప్రధానకార్యదర్శి సి.వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, ప్రదీప్ పాల్గొన్నారు.

క్షయరోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో మంగళవారం మానవత సంస్త యూనిట్ చైర్మన్ డివి కొండారెడ్డి ఆర్థిక సహకారంలో క్షయరోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. క్షయరోగులను ఆదుకునే దిశగా వారి వంతు సాయంగా రాగిపిండి, గోదమపిండి. వేరుశనిగపప్పు, పెసలు, గోదుమ రవ్వ, బెల్లముతో కూడిన కిట్లను క్షయ నివారణా కేంద్రం అర్బన్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి సీనియర్ ట్రీట్‌మెంటు సూపర్‌వైజరు నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పారిశుధ్యంపై దృష్టి సారించాలని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం ఇస్లాంపురం ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యను అధికారులతో కలిసి పరిష్కరించారు. ముఖ్యంగా కాల్వలో వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలు మెరుగుపరచాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంటన మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి నెంబర్ షిప్ తప్పనిసరిగా ఉండాలి

విశాలాంధ్ర కమలాపురం : రాష్ట్ర ఎన్‌జీవో అసోసియేషన్ ఆదేశాలు మేరకు కమలాపురం తాలూకలోని సచివాలయం ఉద్యోగులకు మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమలాపురం ఎన్‌జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి రెడ్డి, కార్యదర్శి వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా అసోసియేషన్‌లో చేరడం సంతోషమన్నారు. సచివాలయం ఉద్యోగులకు ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు సంఘం పోరాటం చేస్తుందని తెలిపారు. పెండింగ్‌లో వున్న బకాయిలను త్వరలో మంజూరు అయ్యేలా ఖాళీగా వున్న జాయింట్ సెక్రటరీ పోస్టుని సచివాలయం ఉద్యోగులతో భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సభ్యులు పాల్గొన్నారు.

కబ్జా స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్

విశాలాంధ్ర -వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలోని పిల్లస్వామి గుట్ట వద్ద కబ్జాకు గురైన స్థలాన్ని మంగళవారం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఇక్కడ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన ఓ నేత కబ్జా చేసినట్టు ఫిర్యాదులు వెళ్లిన నేపథ్యంలో ఆయన సందర్శించారు. పూర్తి వివరాలు పరిశీలించిన తర్వాత స్థల విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు వెల్లడిస్తారని తహసిల్దార్ ఈ సందర్భంగా వెల్లడించారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి సహకరించండి

విశాలాంధ్ర వల్లూరు : రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వల్లూరు టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వల్లూరులో ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయంలో కరపత్రాలు పంచుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగస్తులకు అబద్ధపు హామీలతో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించారని వారికి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. ఉద్యోగస్తులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో ఒకసారి మోసపోకుండా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు, జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, చెన్నూరు రాంప్రసాద్ ,మైనార్టీ నాయకులు సర్దం హుస్సేన్, అబ్దుల్ రసూల్, ఐటిడిపి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనుల్లో జిల్లాను మొదటి మూడు స్థానాల్లో నిలపాలి
జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుం డా మనబడి "నాడు నేడు" పనులను సకాలంలో పూర్తి చేసి జిల్లాను రాష్ట్రం లో. మొదటి మూడు స్థానాల్లో నిలపాలని జేసి సి.ఎం. సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సభాభవన్‌లో మనబడి నాడు నేడు ఫేస్-2 పనుల పురోగతి పైవిద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీ సాయికాంత్‌వర్మ మాట్లాడుతూ మనబడి నాడు నేడు రెండవ దశలో భాగంగా జిల్లాలో 40శాతం పైగా పాఠశాలల్లో మంజూరైన టాయిలెట్లు, ఎలెక్ట్రికల్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్స్, మేజర్, మైనర్ రిపేర్లు మొదలైన అరురకాల అభివృద్ధి పనులను.. సచివాలయ ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు ఫోటో కాప్చర్స్ తీసి వారం లోపు పంపించా లన్నారు. రూ.288 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 998 పాఠశాలలు, 9 జూనియర్ కాలేజీలలో చేపట్టిన పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించా రు. సమగ్ర శిక్ష పిడి అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఎక్స్‌పెండేచర్, సెంట్రలీ ప్రోక్యూర్మెం ట్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ సామాగ్రి, శానిటరీ వేర్‌కు సంబంధించిన ఇన్వాయి సులు, బిల్లులు ఎప్పటికప్పుడు ఎస్టీఎంఎస్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి త్వరితగ తిన పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చెప్పలి దేవరాజు, ఐసిడిఎస్ పీడి ఎం.ఎన్.రాణి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జీవోనంబరు-1ను రద్దుచేయాలి
ఆర్డీవోకు సీపీఐ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పౌర హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని పులివెందుల ఆర్డీవోకు మంగళవారం సీపీఐ విన్నవించిందది. ఆ మేరకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటి అమలుపరచడం అంటే ప్రజాస్వామ్యానికి సంఖ్యలు వేయడమేనన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన అనాలోచిత జీవో నెంబర్ 1 నీ రద్దు చేయకుంటే ఆందోళనలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు ప్రభుత్వపైన నిరసన కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వంపైన వ్యతిరేకత తెలియ జేయకూడదనే దురాలోచనతోనే ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చిం దన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ పులివెందుల. ఏరియా కార్యదర్శి.బి. వెంకట్ రాములు. సహాయ కార్యదర్శి. భాష. తొండూరు. మండల కార్యదర్శి. మిద్దె మురళి. సిపిఐ.నాయకులు. అంజనప్ప. జాషువా. కత్తి. బాబు.తదితరులు పాల్గొన్నారు.

వార్తల సేకరణంలో విశాలాంధ్ర ప్రత్యేకత: నవనీశ్వర్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వార్తల సేకరణలో విశాలాంధ్ర దినపత్రిక ప్రత్యేకత చాటుకుందని శ్లోకా పాఠశాల కరస్పాండెంటు నవనీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో విశాలాంధ్ర దినపత్రిక రూపొందించిన 2023 నూతన సంవత్సర కేలండరును వేంపల్లెలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి విశాలాంధ్ర దినపత్రిక ఎన్నో సంచలనా లకు కేంద్ర బిందువుగా నిలిచిందన్నారు. సామాజిక స్పృహంతో వాస్తవాలను కళ్లకుగట్టినట్లు రాయడంలో విశాలాంధ్ర దినపత్రికకు మించిన పత్రిక మరొకటిలే దన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని సహజమైన రీతిలో విశాలాం ధ్ర దినపత్రిక నూతన సంవత్సర కేలండరును సరికొత్త డిజైనులో రూపొందివ చడం అభినందనీయమన్నారు. మున్ముందు ఇలాగే మరెన్నో సంచలనాత్మక విశేషాలను ప్రజలకు చేరవేయాలని ఆయన ఆకాంక్షించారు.

కృష్ణానది యాజమాన్య బోర్డును రాయలసీమలోని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కృష్ణానది యాజమాన్య బోర్డును విశాఖపట్నంలో పెట్టాలని వైసిపి ప్రభుత్వం చూస్తుందని, కృష్ణానది ప్రవహించేది రాయలసీమలో అయితే దానికి సంబంధించిన యాజమాన్య బోర్డును విశాఖపట్నంలో ఎలా ఏర్పాటు చేస్తారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ప్రశ్నించారు. కృష్ణానది యాజమాన్య బోర్డును రాయలసీమలోని ఏర్పాటు చేయాలని కడప కోటిరెడ్డి సర్కిల్ నందు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కృష్ణా నది ప్రవహించే ప్రాంతాలలో కాకుండా కృష్ణా నదికి ఏమాత్రం సంబంధంలేని విశాఖపట్నంలో బోర్డును ఏర్పాటు చేయడం అంటే రాయలసీమ ప్రజలను అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, ఆర్‌సీపీ నగర కార్యదర్శి మక్బుల్ భాష, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చాపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, ప్రసాద్, రమేష్, రైతు నాయకులు ప్రతాప్ రెడ్డి, మునిరెడ్డి, డీజీహెచ్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు రవి, విజయ్, శంకరయ్య పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతు పనులకు రూ.6లక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని జగనన్న లే అవుట్ కాలనీలో రోడ్ల మరమ్మత్తు పనులకు రూ.6లక్షలు మంజూరైంది. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ఈ నిధులను మంజూరు చేసింది. లే అవుట్ కాలనీలోని ఇన్నర్ రోడ్లకు ఇరువైపులా ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు చదును పనులు చేపట్టనున్నారు. అలాగే టిడ్కో గృహ సముదాయం వద్ద నుండి లే అవుట్ గృహ నిర్మాణాల వరకు ప్రధాన రహదారిని గ్రావెల్ రోడ్డు పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబందించిన పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇటీవల 'విశాలాంధ్ర ఇక్కడి రోడ్ల దుస్థితిపై వరుస కథనాలు' రావడంతో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) కృష్ణయ్యతో చర్చించి నిధుల విడుదలకు మార్గం సుగుమం చేశారు. దీంతో ఇక్కడి రోడ్లు బాగుపడనున్నాయి.

కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావడం తథ్యమని జోడోయాత్రలో రాహుల్‌గాంధీకి ప్రజల తరపున విశేష స్పందన వచ్చిందని అందుకు నిదర్శనం జోడోయాత్ర అని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఒంటిమిట్టకు వస్తున్నారని ఆయన కోదండరామాలయాన్ని సందర్శిస్తారని ఆయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా అధ్యక్షులు ఎన్.తులసిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మయ్యప్పన్, కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నీలిశ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏడీ సెట్ కన్వీనర్‌గా ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏడీ సెట్)-2023 కన్వీనర్ డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (వైఎస్సార్ ఏఎఫ్ యూ) రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్రనాథరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. కడపలోని వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో 2023-2024 విద్యా సంవత్సరానికి బ్యాచిలర్ అఫ్ డిజైన్, బ్యాచిలర్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ వివిధ రకాల కోర్సుల్లో ప్రవేశాల కోసం నియమించారు.

పల్లెపల్లెకు భగవద్గీత

విశాలాంధ్ర-పులివెందుల: పల్లెపల్లెకు భగవద్గీత కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య భాగవత సమాజ ప్రతినిధి ప్రొద్దుటూరుకు చెందిన భాస్కర్‌రెడ్డి అన్నారు. సింహాద్రిపురం మండల గురజాల గ్రామంలో వెలసిన అప్పస్వామి ఆలయంలో మంగళవారం పల్లెపల్లెకు భగవద్గీగ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆధ్యాత్మిక భావాలు ఎంతో అవసరమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోజుకు మూడు లేదా నాలుగు గ్రామాలను ఎంపిక చేసుకుని ఆయా గ్రామాలల్లో భగవద్గీతలోని పలు అధ్యాయాలను వెల్లడిస్తామన్నారు. మొత్తం 18 అధ్యాయాలు పూర్తికాగానే తిరిగి మొదట నుంచి అధ్యాయాలు ప్రారంభిస్తామన్నారు. మానవ జీవిత విలువలు, నడవడిక తదితర ప్రజాహిత కార్యక్రమాలకు ఉపయోపడే భగవద్గీతను ప్రతి ఒక్కరూ ఆరాధించి ఆస్వాదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భాగవతులు నారాయణరెడ్డి, శీను, యాగంటి బాలకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 18వ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-బద్వేల్ : ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా 18వ మహాసభలు ఫిబ్రవరి 7,8, 9 న ప్రొద్దుటూరు నగరంలో జరుగు సందర్భంగా బద్వేల్ (సిపిఐ) జే.వి కార్యాలయం నందు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి పవన్, గుజ్జుల వలరాజు, బద్వేల్ ఏరియా కార్యదర్శి అశోక్ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ భావజాలం లేని విద్యా విధానాన్ని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని దానికి వంతుపాడుతూ జగన్ సర్కార్, రాష్ట్రంలో దేశంలో ఎక్కడ అమలుపరచని ఎన్ఈపీ 20 20ని అమలు చేస్తూ 117 జీవోతో పాఠశాలలను, ఉపాధ్యాయులను కుదించి పాఠశాలలను విద్యార్థులకు చదువును దూరం చేశాడన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ వసతి గృహాలకు నిధులు కేటాయించకుండా కార్పొరేట్ కళాశాలలకు జేబు దొంగగా మారి పేద మధ్యతరగతి విద్యార్థుల పాలిట శాపంగా మారి ఈ ప్రభుత్వం మొండి చేయి చూపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ఏఐఎస్ఎఫ్ 18వ మహాసభలు పోరాటాల వేదిక కానున్నాయని అందుకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్య దర్శి లక్ష్మణ్, పట్టణ సహాయక కార్యదర్శి పాలకొండలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి నేత్రదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డులో నివసిస్తున్న వరికూటి నాగిరెడ్డి(82) మంగళవారం ఉదయం మృతి చెందారు. వారి సమీప బంధువులు అయిన డా.రాజా రామ్మోహన్ రెడ్డి వరికూటి నాగిరెడ్డి కుమారులు అయిన నరేంద్ర మోహన్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలను సంప్రదించి నేత్రదానం చేయాలని అడుగగా వారు అంగీకరించారు. డా.వైవీ లక్ష్మీదేవి ఐ బ్యాంక్‌కు విశమం తెలియజేయగా సిబ్బంది చేరుకొని మృతదేహం నుండి 2 కార్నియాలను సేకరించారు. ఒక్కరు నేత్రదానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధంతో నేత్రదానం చేయాలని అన్నారు. నేత్రదానం చేయదలచిన వారు 9885339306అనే నంబర్‌కు కాల్ చేయాలని పేర్కొన్నారు.

సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సంధర్భంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేస్తామని పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా మొండి చేయి చూపిస్తుందని అన్నారు. జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటువల్ల నిరుద్యోగ యువతకు ఉపయోగం అని అన్నారు. ప్రైవేట్ పరంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటువల్ల రిజర్వేషన్లు కూడ అమలుకావని అన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటుచేస్తామని గత ప్రభుత్వం, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అల్లూరి సందీప్, నల్లచెరువు తేజ, ప్రేమ్, జనార్ధన్, సాయి, వరకుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనిస్తున్న జిల్లా అధికారులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కొత్త కలెక్టరేట్ ఆవరణంలోని సభా భవనం ముందు కొంత మంది దారిన పోతున్న దివ్యాం గులను గుర్తించి వారికి చేయూతనిచ్చే విధంగా మంగళవారం జిల్లా అధికారులు విభిన్న ప్రతిభా వంతుల శాఖ వారి సహకారంతో వారికి ఊతకర్రలు (స్టిక్స్)ద్వారా ఆదుకోవడం జరిగింది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది వివిధ రకాల దివ్యాంగులను గుర్తించి అలింకో కంపెనీ సహకారం తోటి మెడికల్ అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించి మరి కొద్ది రోజుల్లో వారందరికీ అవసరమైన కృత్రిమ అవయవాలు,వీల్ చైర్స్,ట్రై సైకిల్స్, రోలాటర్స్, స్టిక్స్, వినికిడి యంత్రాలు ఇవ్వడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ యదుభూషణ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితె నాగేశ్వరరావు, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ వెంకటసుబ్బయ్య, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వార్డు ప్రొఫైల్ రూపకల్పన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని వార్డులకు సంబందించిన ప్రొఫైల్‌ను రూపొందించి ఆయావార్డు సచివాల యాల్లో అందుబాటులో ఉంచాలని పురపాలిక రీజనల్ డైరెక్టర్ (ఆర్‌డీ) ఆదేశించారు. అనంతపురంలో జరిగిన కమీషనర్ల సమావేశంలో ఈమేరకు ఆర్‌డీ తగు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు ఆయా వార్డుల పరిధిలో గృహాలు, పబ్లిక్ నీటి కుళాయిల సంఖ్య, కుళాయి కనెక్షన్లు లేని గృహాల వివరాలు, ఉన్న సీసీ రోడ్ల సంఖ్య, ఏర్పాటైన మురుగుకాలువల పొడవు, లేని ప్రాంతాల్లో అవసరం ఎంత వంటి అంశాలతో ప్రొఫైల్ తయారు చేయాల్సి ఉంటుంది. అలాగే పత్ర రహిత చర్యలు చేపట్టాలని ఆర్డీ సూచించారు. ఈ నెల 16వ తేదీ నుండి ఫేస్ రికగ్నేషన్ సర్వీస్ (ఏపీఎఫ్‌ఆర్ఎస్) విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయాన్ని ఆర్‌డీ గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు ఈ విధానం ద్వారా తమ హాజరు నమోదు చేసుకోవాల్సి ఉందని ఆయన వివరిం చారు. సమావేశంలో ఎర్రగుంట్ల పురపాలిక కమీషనర్ పగడాల జగన్నాథ్‌తో పాటు ఉమ్మడి కడప జిల్లాలోని ఇతర పురపాలికల కమీషనర్లు, చిత్తూరు, నగిరి, మదనపల్లె పురపాలికల కమీషనర్లు పాల్గొన్నారు.

అక్రమ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని మండి కాంప్లెక్స్ ఎదురుగా గోడౌన్ లో ఉంచిన అక్రమ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. మంగళవారం ఉద యం విజిలెన్స్ అధికారులకు సమాచారం అందడంతో అధికా రులు మండి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్నటువంటి గోడౌన్ పై దాడు లు నిర్వహించారు. దాదాపు 200బస్తాలకు పైగా అక్రమ రేషన్ బియ్యాన్ని నూకలు తయారు చేస్తుండగా మిషన్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్రమ బియ్యం నిల్వ ఉంచిన నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

భూ పంపిణీలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత నివ్వాలి

విశాలాంధ్ర -పులివెందుల: అసైన్మెంట్ భూముల పంపిణీ విషయంలో ఎస్సీ ఎస్టీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కోరారు. ఆమేరకు మంగళవారం జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయంలో ఏవో అక్సల్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేదలకు భూములను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు. చాలాకాలంగా ఎస్సీ ఎస్టీలు భూములు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ స్థితిలో భూ కేటాయింపులో తగు ప్రాధాన్యత కల్పిస్తే వారు కూడా వ్యవసాయపరంగా అభివృద్ధి చెందుతారని కిషోర్ స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం సానుకూలంగా స్పందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం సావిశెట్టి పల్లి సచివాలయంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈకార్యక్రమంలో 14రకాల పరీక్ష లు,67రకాల మందులు అందుబాటులో వుంచు కోవాలని డాక్టర్ ప్రశాంతి కోరారు. సచివాలయం అబ్జెర్వర్, సి హెచ్ ఓ, సచివాలయం ఏ యన్ యమ్, వాలంటీర్స్, 104 వాహనం గ్రామం లోకి రాక ముందే ఫ్యామిలీ ఫిజిసియన్ కాన్సెప్ట్ ను గురించి ప్రజలను చై తన్య పరచి ఫ్యామిలీ ఫిజిసియన్ కార్య క్రమం లో పాల్గొనేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో 55మందికి వైద్యసేవలు అందించి మందులు ఇచ్చి నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పరీక్ష చేసి మందులు ఇవ్వడం జరిగింది. గర్భనిర్ధారణ పరీక్షలు, అయోడిన్ టెస్ట్, వాటర్ టెస్ట్, సిఫిలిష్ టెస్ట్, డెంగు, మలేరియా పరీక్షలు, టీబి స్పుటం పరీక్ష హెచ్ ఐ వి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని సి హెచ్ ఓ ప్రతి భ, అబ్సర్వర్ రాఘవ రెడ్డి తెలిపారు. షుగర్, బీపి, జ్వరం, దగ్గు, జలుబు, ఆస్తమా, కడుపు నొప్పి జబ్బులు వున్నవా రికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అబ్సర్వర్ రాఘవ రెడ్డి, సి హెచ్ ఓ ప్రతిభ, సచివాలయం ఏ యన్ యమ్ సువార్త,104 సిబ్బంది పద్మజ, రవి, ఆశా కార్యకర్తలు సరస్వతి, సంజీవమ్మ, సావిశెట్టి పల్లి, సావిశెట్టి పల్లి హరిజన వాడ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

మిట్స్ లో టెక్నికల్ యాస్పెక్ట్ కమ్యూనికల్ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నికల్ యాస్పెక్ట్ అఫ్ కమ్యూనిటీ రేడియో స్టేషన్ పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఆర్. నరసింహ స్వామి, డైరెక్టర్, వార్పస్ మీడియా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ రేడియో అనేది వాణిజ్య మరియు పబ్లిక్ బ్రాడ్కాస్టింగ్‌తో పాటు మూడవ మోడల్ రేడియో ప్రసారాన్ని అందించే రేడియో సేవ అని అన్నారు. కమ్యూనిటీ స్టేషన్లు భౌగోళిక సంఘాలు మరియు ఆసక్తి ఉన్న సంఘాలకు సేవలు అందిస్తాయి అని, జనాదరణ పొందిన మరియు స్థానిక, నిర్దిష్ట ప్రేక్షకులకు సంబంధించిన కంటెంట్‌ను ప్రసారం చేస్తారు. కమ్యూనిటీ రేడియో స్టేషన్‌లు నిర్వహించబడుతున్నాయి, యాజమాన్యంలో ఉంటాయి మరియు అవి అందించే కమ్యూనిటీలచే ప్రభావితమవుతాయి. అవి సాధారణంగా లాభాపేక్ష లేనివి మరియు వ్యక్తులు, సమూహాలు మరియు కమ్యూనిటీలు వారి స్వంత కథలను చెప్పడానికి, అనుభవాలను పంచుకోవడానికి మరియు మీడియా ధనిక ప్రపంచంలో, మీడియా సృష్టికర్తలు మరియు సహకారులుగా మారడానికి ఒక యంత్రాంగాన్ని అందిస్తాయి అని అన్నారు. కమ్యూనిటీ రేడియా లో గల ధ్వని మరియు దాని లక్షణాలు గురుంచి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, ఇంటెర్నేషన్ రిలేషన్స్ సెల్ సీనియర్ మేనేజర్ యూ. విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్ అరెస్ట్ అప్రజాస్వామికం

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం రాష్ట్ర ఎస్ సి.సెల్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.. రాజు అరెస్ట్ అప్రజాస్వామికమని పీలేరు మండల టీడీపీ దళిత నాయకుడు కప్పరం చంద్రయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు చలో కావలి పిలుపు మేరకు బైలుదేరిన రాజు ను మరియి దళిత నాయకులు అరెస్ట్ చేసి ఎక్కడ ఉంచారో తెలియక పోవడం బాధాకరమని అన్నారు. రాజుకు ఏమైనా జరిగితే అది పూర్తి బాధ్యత ప్రభుత్వనీదేనని తెలిపారు.

జాతీయ స్కే ఫెడరేషన్ ఆర్ట్స్‌లో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఛాంపియన్షిప్2022 యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ కాశ్మీర్ లో నిర్వహించినారు. డిసెంబరు 31 నుండి జనవరి రెండు వరకు మూడు రోజులపాటు జరిగిన పోటీలు జాతీయస్థాయిలో నిర్వహించినారు. అందులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఆటగాళ్లు పాల్గొన్నారు. అందులో భాగంగా మన ఆంధ్రప్రదేశ్ కు చెందిన అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం లో ఉండే ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ సి ఎస్ ఈ రెండవ సంవత్సరం విద్యార్థిని పి సమిత . ఈ పోటీలలో రెండు విభాగాలలో కూడా స్వర్ణ పథకం గెలుపొందడంతో. కళాశాల సెక్రటరీ మరియు చైర్మన్ ఆర్. రామ్మోహన్ రెడ్డి మరియుకళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు మరియు సి ఎస్ ఈ విభాగం హెచ్ ఓ డి లక్ష్మయ్య విద్యార్థిని తండ్రి రమేష్ కాలేజ్ ప్రెసిడెంట్ నాగమల్లి రెడ్డి అభినందించినారు. విద్యతోపాటు అన్ని రంగాలలోనూ ముందుకు వెల్లాలని ప్రోత్సహించిరు. ఇందులో వివిధ విభాగాల హెచ్ ఓ డిస్ అధ్యాపకులు విద్యార్థులు అందరూ గెలుపొందిన విద్యార్థిని నీ అభినందించినారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

విశాలాంధ్ర-నందలూరు :: క్రీడల ద్వారా క్రీడాకారులు శారీరక దృఢత్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ఆటలు ఆడటం ద్వారా ఇది సాధ్యపడుతుందని ఎస్సై మైనుద్దీన్ అన్నారు. మంగళవారం స్థానిక క్రీడా మైదానంలో చమర్తి జగన్మోహన్ రాజు సహకారంతో మాజీ సర్పంచ్, తెదేపా బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో పోలీసులు తరఫున ఆయన ఈ క్రీడల్లో పాల్గొన్నారు. దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత దోహదపడతాయని చిన్నతనం నుండి ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ద్వారా పోటీతత్వం అలవడుతుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ లెవెన్స్ తరపున ఆడిన పోలీసు క్రీడాకారులందరికీ మెమెంటోల్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిపిఐ మహేష్,తోట శివశంకర్, సమ్మెట ఉమామహేష్, కొండిశెట్టి సుదర్శన్, మాడపూరి శ్రీరాములు, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

పనిచేయని క్వారీలను నెల లోపల వర్కింగ్ లోకి తీసుకురావాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో పనిచేయని క్వారీలను వచ్చే నెల లోపల వర్కింగ్ లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో పని చేయని క్వారీల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం307 క్వారీలు ఉన్నాయన్నారు. ఇందులో 72 క్వారీలు పనిచేయనివి ఉన్నాయని వచ్చే నెల లోపల నాన్ వర్కింగ్ క్వారీలన్ని వర్కింగ్ లోకి తీసుకురావాలన్నారు. క్వారీలను లీజుకు తీసుకున్న లీజుదారులు బాగా పనిచేయాలన్నారు. క్వారీలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత మైన్స్ అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. క్వారీ నిర్వహణకు ముఖ్యంగా ఈసీ పర్యావరణ పత్రం, సిఎఫ్ఈ వంటి అనుమతులకు సంబంధించిన సమస్యలు ఉంటాయని ఈ సమస్య లు ఉన్నట్లయితే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ అండ్ జియాలజీ డిడి వెంకటేశ్వర రెడ్డి, ఏడి లు రవిప్రసాద్, వేణుగోపాల్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు, క్వారీ లీజుదారులు, తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ నీటి పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

సూక్ష్మ నీటి సేద్య జిల్లా అధికారి వెంకటేశ్వర్ రెడ్డి



రాజంపేట-రాజంపేట: రైతులు సూక్ష్మ నీటి సేద్య పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మ నీటి సేద్య జిల్లా అధికారి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాజంపేట మండలంలోని మేక వారి పల్లి ,మిట్టమీద పల్లి,కొల్లవారిపల్లె గ్రామాల్లో మరియు నందలూరు లోని పాటూరు లో ఇటీవల రైతులకు సరఫరా చేసిన బిందు సేద్య పరికరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వము రాయుతీపై పంపిణీ చేసిన పరికరాలను రైతులు ఏ విధంగా ఉపయోగిస్తున్నారనే విషయాలను పరిశీలించారు. బిందు సేద్య పరికరాల ద్వారా ఎరువుల వాడకము గూర్చి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి సురేష్ బాబు, యం.ఐ.డీ.సి చంద్రశేఖర్ రెడ్డి,వి.హెచ్.ఏ లు విష్ణు కుమార్,సాయుప్రియ, యంఐఏఓ గురుసాయి పాల్గొన్నారు.

కారు బోల్తా ఎంపీడీవోకు గాయాలు

విశాలాంధ్ర - రామాపురం : కర్నూల్- చిత్తూర్ 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్ రెండో మలుపు సమీపంలోని మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి ఎంపీడీవో మల్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా పని చేస్తున్న మల్ రెడ్డి కారులో కడప నుంచి రాయచోటికి వస్తుండగా గువ్వల చెరువు ఘాట్ రెండో మలుపు సమీపానికి రాగానే కారు బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తమై 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే 74 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య నూతన జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న మొదటిసారిగా నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో బాగా నిర్వహించారని, అలాగే ఈసారి కూడా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో సేమియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్లకు సూచించారు. 26న ప్రతి సచివాలయంలో జాతీయ జెండా ఎగురవేసేలా తగు ఉత్తర్వులు జారీ చేయాలని డిఆర్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలి : ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అంగన్ వాడిలకు కూడ ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయుసి అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ డిమాండ్ చేశారు. పుల్లంపేట మండలంలో మంగళవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బందిని వేధించడం మానుకోవాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని,వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలన్నారు. చీకటి జిఓ నెంబర్ వన్ ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. హెల్పర్ల కు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలన్నారు.300 జనాభా దాటిన మిని సెంటర్ల ను మెయిన్ సెంటర్లు గా మార్చాలన్నారు.అంగన్ వాడిలపై రాజకీయ వేదింపులు తగదన్నారు.అంగన్ వాడి డిమాండ్స్ పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఎమ్మెస్ రాజుకి హాని జరిగితే తీవ్ర పరిణామాలు

విశాలాంధ్ర-రాజంపేట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు హాని జరిగితే రాష్ట్రంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చలో కావలి కార్యక్రమానికి వెళుతున్న ఎంఎస్ రాజును పోలీసులు అర్ధరాత్రి సమయంలో రౌడీల్లా వ్యవహరించి వింజమూరు వద్ద ద్విచక్ర వాహనాలను అడ్డుపెట్టి అరెస్టు చేయడంతో పాటు ఇప్పటికీ ఆయన ఆచూకీ తెలపకపోవడం పోలీసుల, రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని అన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం రాజు ఆచూకీ ఎక్కడో తెలపాలని లేనిపక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపుతామని హెచ్చరించారు. ఆయనకు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి బాధ్యత వహించాలని హెచ్చరించారు.

జీవో నెంబర్ 1 రద్దు చేయాలి:సిఐటియు

విశాలాంధ్ర-చిట్వేలి : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1 ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు చిట్వేలి మండల అధ్యక్ష కార్యదర్శులు యదురూరి సుజాత, కొత్త నాని, ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం చిట్వేలి మండల రెవెన్యూ అధికారి కార్యాలయము నందు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుజాత, నాని మాట్లాడుతూ భావ ప్రకటన అప్రజా స్వామికమైన జీవో నెంబర్ 1 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలం నాటి 1861 జీవోను అమలు చేసి నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, చేయకూడదని జీవోను అమలు చేయడం చాలా అన్యాయం అన్నారు అంగనవాడి వర్కర్స్‌కి కనీస వేతనం 26,000 ఇవ్వాలని వర్కర్స్‌కి అధిక బారాలు వేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ డి.నాగరత్న, డి. రమణకుమారి, పి. లక్ష్మీ కుమారి, సి. శాంతమ్మ, ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీలు హత్యలకు గురవుతుంటే ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం దారుణం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైసిపి ప్రభుత్వంలో ఎస్సీలు హత్యలకు గురవుతుంటే ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం దారుణమని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పులేల రమేష్ బాబు, ఎస్సీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల వలననే ఎమ్మెల్యేలుగా గెలిచామనేది గుర్తించుకోవాలన్నారు. ఎస్సీల హత్యలపై మాట్లాడకపోతే అవకాశవాద, స్వార్థ ఎమ్మెల్యేలుగా దళితులలో మిగిలిపోతారన్నారు. దళితుల దయ దక్షిణ్యాల మీద వారి ఓట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి హత్యలపై మాట్లాడకుండా ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల ముఖ్యమంత్రి పక్షపాత వైఖరి చూపుతున్నారని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అరాచకాలు, దౌర్జన్యాలు, హత్యలు పెరిగిపోయాయన్నారు. డాక్టర్ సుధాకర్,ఓంప్రతాప్,నాగమ్మ,రమ్య, వరప్రసాద్ తదితరులు హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మధ్య కాలంలో వైసిపి అగ్రవర్ణాల చేతిలో కరుణాకర్, తేజ,హర్ష,హత్యకు గురయ్యారన్నారు.దారుణమైన హత్యలు జరుగుతుంటే దళిత ఎమ్మెల్యే లు ఏమీ చేస్తున్నారు,అసలు దళిత ఎమ్మెల్యే లు ఉన్నారా లేరా అని ప్రశ్నించారు. దళిత ఎమ్మెల్యే లకు ఇలాంటి హత్యా సంఘటన జరిగితే దళితులు మౌనంగా ఉంటారే తప్ప ఎవరు ఖండించరనేది గుర్తించుకోవాలన్నారు. దళితులలో చైతన్యం తీసుకొస్తున్న ఎం.ఎస్.రాజును అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమన్నారు.రాజును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, టిఎన్ఎస్ఎఫ్ కోడూరు నియోజకవర్గ కార్యదర్శి రాజశేఖర్, చంద్రమౌళి, మండల ఛాంపియన్ వలిమి కుమార్,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి సి. చిన్నయ్య, తెలుగు యువత సంతోష్ తదితరులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.

క్రీడలతో మానసిక వికాసం

పోతు గుంట రమేష్ నాయుడు



విశాలాంధ్ర-రాజంపేట : క్రీడలతో ఆరోగ్యముతో పాటు మానసిక వికాసం కూడా లభిస్తుందని లయన్స్ క్లబ్ చైర్మన్ మరియు సరస్వతి విద్యా మందిరం పాఠశాల ఉపాధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. హిందూపురం లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కబడ్డీ, క్యారం బోర్డు, షటిల్, పరుగు పందెం, హై జంప్, డిస్క్ త్రో, షాట్ పుట్ వంటి వివిధ రకాల క్రీడా పోటీలలో సరస్వతీ విద్యా మందిరం నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం సరస్వతీ విద్యా మందిరంలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ఆవశ్యకమని తెలిపారు. క్రీడల వలన శారీరక, మానసిక రుగ్మతలు తొలగి ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, పాఠశాల కమ్యూనిటీ సభ్యులు తుంగ రమణారెడ్డి, తుమ్మలూరు చంద్రశేఖర్ రెడ్డి, నాసంశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు రేఖారాణి, దయాకర్, కృష్ణమూర్తి, పుష్ప, కళ్యాణి, జయలక్ష్మి లు విద్యార్థులకు పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

డబ్ల్యూ హెచ్‌ఆర్‌ఏ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటిలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ యొక్క నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ నీ అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఇందులో భాగంగా డబ్ల్యూ హెచ్ ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రమేష్ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి మనిషికి హక్కులు సమానంగా ఉంటాయని వాటి పరిరక్షణకు పాటుపడతామని తెలియజేశారు డబ్ల్యూ హెచ్ ఆర్ ఏ నేషనల్ చైర్మన్ సుబ్బారెడ్డి ఆదేశాలతో మానవ హక్కుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సంస్థను ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చైర్మన్ జ్ఞానేంద్ర రెడ్డి రాయచోటి చైర్మన్ దేవేంద్ర రెడ్డి వైస్ చైర్మన్ సాయి ప్రతాప్ రెడ్డి సంస్థ సభ్యులు బాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోలీస్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి జిల్లా పోలీస్ కార్యాలయం లోని పరేడ్ గ్రౌండ్ నందు సంక్రాంతి పండుగ వాతావరణంలో ముందస్తు సంబరాలు మిన్నంటాయి. సంక్రాంతి పండుగ సంద ర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆయన సతీమణి శృతి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, మహిళా పోలీసులకు రంగవల్లిల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సతీమణి స్నేహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి స్నేహ, ఎస్పీ సతీమణి శృతి లు మాట్లాడుతూ సిబ్బందికి పండుగ సందర్భంలో కొద్దిగా పని ఒత్తిడి వున్నా మిగిలిన సమయాన్ని సంప్రదాయ సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సభ్యులతో కలసి సంతోషముగా సంక్రాంతి పండుగ జరుపుకొని ప్రతి కుటుంబంలోనూ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో ముత్యాల గొబ్బెమ్మలు, రంగవల్లెల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, ఇప్పటితరం వారికి, భావి తరాలవారికి హరిదాసులు, గంగిరెద్దులు, భోగిమంటలు తెలియకుండా పోతున్నాయని, వాటిని అందరికీ తెలియజేస్తూ రంగవల్లుల ద్వారా ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. అందరూ కూడా సంప్రదాయ సంక్రాంతి పండుగ ను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:ఎస్సై

విశాలాంధ్ర - రామసముద్రం : మండల కేంద్రమైన రామసముద్రం మరియు మండల పరిధిలోని దుకాణదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని ఎస్.ఐ రవీంద్ర బాబు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వాహనదారులు మరియు దుకాణాదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని,తద్వారా పోలీసుశాఖకు సహకరించాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించడానికి ఏర్పాటు చేసిన పద్ధతి ప్రకారం దుకాణాదారులు తమ దుకాణాలకు వ్యాపార నిమిత్తం వచ్చే వాహనదారులకు తెలియజెప్పి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాలను పెట్టించాలని సూచించారు.అలా పెట్టించని యెడల సదరు దుకాణాదారులపైన చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఎస్.ఐ.హెచ్చరించారు.

అంగన్వాడీ సెంటర్‌లో ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థుల్లో వివిధ దశల్లో ఆరోగ్య పరీక్షలు జరపడంవల్ల వారి విద్యా పరమైన అభివృద్ధికి మరియు మేధో సామర్థ్యం పెంపొందించడానికి చక్కగా దోహదపడుతుందని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం బోడుమల్లువారిపల్లి అంగన్వాడీ స్కూల్ విద్యార్థులకు పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి,డాక్టర్ సుబ్రమణ్యం ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.అంగన్వాడీ సెంటర్ పిల్లలకు కంటి,చెవి,దంత,గొంతు,ముక్కు,వినికిడి సమస్యలతో పాటు, బరువు,ఎత్తు,రక్త హీనత నిర్ధారణ,రక్తపోటు, మొదలగు శారీరక. సామర్థ్యాలను పరీక్షించి,వీరి వివరాలు సంబంధిత యాప్ ద్వారా ఉన్నత స్థాయి పర్యవేక్షణకు నమోదు చేయడం జరుగునని, శారీరక, ఆరోగ్య సమస్యల్ని గుర్తించి తగు నివారణ చర్యలకై సంబందిత వైద్య నిపుణులతో పరిష్కరించబడునని,ఫలితంగా విద్యార్థి ఉన్నత విద్య సాధనకు,లోపము లేని,శారీరక అభివృద్ధికి, సంపూర్ణ ఆరోగ్యం అవసరమని,ఇందుకు ఆరోగ్య పరిక్షలు ఎంతో అవసరమని డాక్టర్ రమేష్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం,హెల్త్ ఎద్యుకేటర్కొండయ్య, యం.యల్.హెచ్.పి.రాజేశ్వరి,.ఏ.యన్.యం రేణుఖ,డేటా ఎంట్రీ సుధ,ఆశ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటలు ఆడిద్దాం ఆరోగ్యం పెంచుదాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్ర, వీఆర్డీఎస్ సంస్థ సంయుక్తంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిం చారు. ఈ పోటీలను అన్నమయ్య జిల్లా డిఎస్పీ శ్రీధర్, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి బాగా తోడ్పడుతాయని ఇటు మానసికంగా ఎదుగుదలకు ఉపకరిస్తాయని అన్నారు. ఈ టోర్నమెంట్ లో నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది టీంలు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు డీఈఓ రాఘవరెడ్డి చేతుల మీదుగా సాయి కాలేజ్ టీంకు 3000 రూపాయల నగదు బహుమతి,ద్వితీయ బహుమతి గాలివీడు ఆర్ ఆర్ కాలేజ్ టీంకు 2000 రూపాయల నగదుతో పాటు షీల్డ్, మెడల్స్, ప్రసంశాపత్రం అందచేశారు. అనంతరం డీఈఓ రాఘవ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడకారుల్లో చైతన్యం తేవడానికి నెహ్రూ యువకేంద్రం వారు ఈ క్రీడలు నిర్వహించడం అభినందదగ్గ విషియం అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి,సుధాకర్, నెహ్రూ యువకేంద్ర సిబ్బంది వెంకటేశ్వర్లు, బాలాజీ ,టోర్నమెంట్ ట్రైనర్ గౌస్,రామంజులు ,ఫయాజ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక క్వారీకి గుత్తేదారుల హడావిడి -రైతులకు తీరని నష్టం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని రాయవరం పంచాయతీ కావలిపల్లె సమీపంలో బహుదాలో ఎటువంటి అనుమతులు లేకుండా రీచ్ ద్వారా ఇసుక తోలేందుకు ప్రయత్నాలు సమాచారంతో గ్రామస్తులు రైతులు కావలపల్లి ప్రాంతంలో లారీలు ఇటాచిలను అడ్డుకున్నారు. గతంలో రీచ్ పెట్టడం వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలు సంభవించడంతో పూర్తిగా ఆపివేసారు. సోమవారం అదవిడిగా గుత్తేదారులు ఇసుకను అక్రమంగా తోలుకునేందుకు రైతులు ప్రజలు వైసిపి నాయకులు బద్రీ రమేష్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు.

దళితవాడకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గరుగుపల్లి దళితవాడలో దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ డిమాండ్ చేశారు.మంగళవారం దళితవాడలో సమస్యలపై ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా నేటికీ దళితవాడలో పేదరికం నిరక్షరాస్యత,అంటరానితనం, అవమానాలతో దళితులు బ్రతుకును ఎగతాలి చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ గ్రామంలో ఎవరైనా చనిపోతే కనీసం పూడ్చుకోవడానికి ఆరడుగుల జాగాలేదని విచారం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు మాత్రం ఊపదంపుడు ఉపన్యాసాలు తప్ప దళితవాడలకు ఏమి చేసింది లేదన్నారు.ఇప్పటికైనా గాలివీడు మండలంలోని అన్ని దళితవాడలకు సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,త్రాగునీరు, స్మశాన వాటిక,కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, దీపక్, లోకేష్,బాబు, ముత్తయ్య, చంద్ర,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.